క్లుప్తంగా

అడ్డగూడూరు ఏఓ బాధ్యతలు స్వీకరణ


పి.పాండురంగా చారి

అడ్డగూడూరు : అడ్డగూడూరు మండల వ్యవసాయ అధికారిగా పాండురంగా చారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వికారాబాద్ జిల్లా డీఏఓ కార్యాలయంలో టెక్నికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న పాండురంగా చారి బదిలీపై అడ్డగూడూరుకు వచ్చారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ రూరల్: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి సుర్కంటి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాట్రేవ్ గ్రామానికి చెందిన గన్‌రెడ్డి మహేందర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. వైద్య చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫార్సు మేరకు మంజూరైన రూ.28 వేల చెక్కును సోమవారం లబ్ధిదారుడికి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తోకల భూపాల్‌రెడ్డి, బొడిగే సైదులు, బచ్చు అంజయ్య, బాలమల్లయ్య, రాంరెడ్డి పాల్గొన్నారు.

అమరుల ఆశయాలు సాధించాలి


మాట్లాడుతున్న దామోదర్‌రెడ్డి

మోత్కూరు : అమలరుల ఆశయాలను సాధించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదరరెడ్డి అన్నారు. మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం గ్రామ సీపీఐ కార్యదర్శిగా పని చేస్తూ మృతిచెందిన గుగ్గిల్ల ఎల్లయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారరం ఆయన ఎర్ర జెండా ఎగుర వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు చాతరాశి సత్తయ్య, చేడె చంద్రయ్య, అన్నెపు వెంకట్, చాపల అంజయ్య, బుషిపాక నర్సింహ, మొగుళ్ల శేఖర్‌రెడ్డి, నాయకులు మొగుళ్ల తిరుపతిరెడ్డి, మలిపెద్ది మల్లారెడ్డి, ఇంటి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో మోస్తరు వర్షం


చౌటుప్పల్‌లో కురుస్తున్న వర్షం

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లో సోమవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. సుమారుగా గంటసేపు కురవడంతో విపరీతమైన ఉక్కపోతతో అల్లాడిన ప్రజానీకానికి ఉపశమనం కలిగింది. వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతాంగానికి కాస్త ఊరట లభించింది.

నీట మునిగిన వరినారు


జనగామలో నీట మునిగిన వరినారు

సంస్థాన్ నారాయణపురం: సంస్థాన్‌నారాయణపురం మండలంలో సోమవారం భారీ వర్షం కురిసింది. దీంతో జనగామ గ్రామానికి చెందిన యాదయ్య నాటు వేసిన వరిపొలం నీట మునిగింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

భువనగిరిని కమ్మేసిన కారుమబ్బులు


ఆకాశంలో కమ్ముకున్న కారు మబ్బులు

భువనగిరి : జిల్లా కేంద్రాన్ని సోమవారం కారు మబ్బులు కమ్మేశాయి. కొద్ది రోజులుగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న జనం మధ్యాహ్నం నల్లటి మబ్బులు ఏర్పడి తేలిక పాటి వర్షం పడటంతో ఉపశమనం పొందారు.

భక్తిశ్రద్ధలతో గాయత్రీ యజ్ఞం


పోచంపల్లిలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయంలో గాయత్రీ యజ్ఞాన్ని నిర్వహిస్తున్న భక్తులు


మోత్కూరు : ఆంజనేయ స్వామి ఆలయంలో యజ్ఞోపవీతం చేస్తున్న పద్మశాలీలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో సోమవారం రాఖీపండుగను పురస్కరించుకుని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయంలో గాయత్రీ యజ్ఞాన్ని నిర్వహించి, సామూహిక గాయత్రీ మాలధారణ చేశారు. అనంతరం భావనారుషి, భద్రావతీదేవిల కల్యాణాన్ని కనులపండువగా జరిపించారు. శ్రీలక్ష్మీ నారాయణస్వామి దేవాలయాల్లో శ్రీ లక్ష్మీనారాయణ భజన మండలి ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ హయగ్రీవ స్వామి హోమం నిర్వహించారు. అనంతరం గాయత్రీ ధారణ, రక్షాబంధన్ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు సీత సత్యనారాయణ, అంకం వినోద్, భారత అంజనేయులు, అంకం యాదగిరి, ఇంజమూరి యాదగిరి, అంకం మురళి, జోగు బుచ్చిబాబు, మహేశ్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక గాయత్రీధారణ

రాజాపేట : శ్రావణ పౌర్ణమి సందర్భంగా మండలంలోని రఘునాథపురం, రేణికుంట, రాజాపేట తదితర గ్రామాల్లో పద్మశాలీ కులస్తులు సామూహిక గాయత్రీ (యజ్ఞోపవీతం)ధారణ చేశారు. ఈ సందర్భంగా స్థానిక భక్తమార్కండేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గాయత్రీ హోమం నిర్వహించి యజ్ఞోపవీతాన్ని ధరించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు చలివేదుల రామకృష్ణ శర్మ, వైరాగ్యం చంద్రశేఖర్, విష్ణు పాల్గొన్నారు.

సామూహిక యజ్ఞోపవీతం

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి, సీతారాముల దేవాలయ ప్రాంగణంలో సోమవారం సామూహిక యజ్ఞోపవీతధారణ కార్యక్రమాన్ని మండల, పట్టణ పద్మశాలీ సంఘం సమితీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి పారునంది సూరిబాబుశర్మ మార్కండేయ మహాముని పూజా కార్యక్రమాలు నిర్వహించి పద్మశాలి కులబాంధవులందరికీ గాయత్రీ మాత సామూహిక యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని చేశారు. కార్యక్రమంలో మండల, పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు మహేశ్వరం వెంకటేశ్వర్లు, పోచం భిక్షపతి, నాయకులు మంచె గోవర్ధన్, కొక్కుల సత్యనారాయణ, గుండు ప్రసాద్, పోచం కన్నయ్య, జిల్లా రవీందర్, నల్ల యాదగిరి, పసునూరి చంద్రయ్య, పెండెం రాజారామ్, కృష్ణ, కనకసేనా, లక్ష్మణ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మార్కండేయ దేవాలయం ఆవరణలో

పట్టణంలోని శివ మార్కండేయ దేవాలయం ప్రాంగణంలో గాయత్రీధారణ శ్రావణ సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా పద్మశాలీలు పురోహితులు గాయత్రీ జెంజాల ధారణ కార్యక్రమాన్ని శివ మార్కండేయ ట్రస్టు ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ ట్రస్టు ఉపాధ్యక్షుడు పాశికంటి లక్ష్మీనర్సయ్య, ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు కూరపాటి రాములు, ప్రధాన కార్యదర్శి వంగరి రాములు, పసునూరి యాదయ్య, ఏలె ఉప్పలయ్య, పోచం రాములు, జెల్ది సత్యనారాయణ, బిర్రు శ్రీను పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక మార్కండేయ దేవాలయంలో సోమవారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శ్రీగాయత్రి మాత యజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు పాశికంటి శ్రీనివాస్, చింతకింది మురళి, బేతి రాములు, బింగి నర్సింహులు, గుజ్జ అశోక్, సిద్దులు, వెంకటేష్, ఆంజనేయులు, రాములు తదితరులు పాల్గొన్నారు.


మోత్కూరు : ఆలయ ఆవరణలో మాలధారణ గావిస్తున్న పద్మశాలీలు


రాజాపేట : సామూహిక గాయత్రీధారణ చేస్తున్న పద్మశాలీలు

వైభవంగా భద్రావతీదేవి బోనాల వేడుక

రామన్నపేట : మండలంలోని సిరిపురం, వెల్లంకి, బోగారం గ్రామాల్లో పద్మశాలీ కులస్తులు సోమవారం భద్రావతీదేవి(మద్దెలమ్మతల్లి) బోనాల వేడుకను కనులపండువగా నిర్వహించారు. ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక అభిషేకములు అనంతరం హోమం నిర్వహించారు. సామూహిక జంద్యాధారణ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక రథంపై ఊరేగింపు సమయంలో నేసిన వస్త్రంతో అమ్మవారిని అలంకరించారు. పసుపు కుంకుమలతో అలంకరించిన బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఊరేగింపు సమయంలో పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తుల సహకారంతో అన్నదానము చేశారు. ఈ వేడుకల్లో పద్మశాలీ కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

వెల్లంకిలో జరిగిన భద్రావతీదేవి బోనాల వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. భద్రావతీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను స్థానికులు ఘనంగా సన్మానించారు. ఆయనవెంట నాయకులు పున్న జగన్మోహన్, తాళ్లపల్లి సత్తిరెడ్డి, పున్న నారసింహ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, నకిరేకంటి రవీందర్, పోచబోయిన నర్సింహ ఉన్నారు.


రామన్నపేట : బోనాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం, గ్రామస్తులు

చండూరులో నూలు పుట్టిన రోజు వేడుకలు

చండూరు : మున్సిపాలిటీ పరిధిలోని మార్కండేశ్వర స్వామి ఆలయంలో నూలు పుట్టిన రోజు వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా గాయత్రీ యజ్ఞంలో చేనేత కుటుంబాలు వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, ఉభయ ఆలయాల చైర్మన్ రావిరాల నగేష్, గుర్రం భిక్షమయ్య, జూలూరు ఆంజనేయులు, గంజి శ్రీనివాసులు, చెరిపెల్లి అంజయ్య, కోడిగిరి బాబు, గుంటి వెంకటేశం, గంజి యాదగిరి, చిలుకూరు శ్రీనివాసులు, చిలుకూరు రామ్మూర్తి, గంజి నరసింహ, వెంకటేశం, రాపోలు వెంకటేశం, పులిపాటి గోపయ్య, రావిరాల శ్రీను, కోమటి ఓంకారం, ఏలే సుధాకర్, చిరుపెల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

దివీస్ పరిశ్రమ సహకారం అభినందనీయం

చౌటుప్పల్ రూరల్: దివీస్ పరిశ్రమ గ్రామాభివృద్ధికి ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమని పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. మండలంలోని పంతంగి గ్రామంలో రూ.46,04,879లతో నిర్మిస్తున్న గ్రంథాలయ భవన నిర్మాణానికి, వాటర్ సంపు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలోని విద్యార్థులకు గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, చీరిక సంజీవరెడ్డి, పాలకూర్ల జంగయ్య, దివీస్ పరిశ్రమ ప్రతినిధులు గోపి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


చౌటుప్పల్ మండలం పంతంగిలో గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేస్తున్న కార్యదర్శి శ్రీకాంత్

పాఠశాల నిర్మించారు.. రంగులు వేయడం మరిచారు

మునుగోడు: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది. కానీ నియోజకవర్గ కేంద్రమైన మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందుకు విరుద్ధంగా ఉంది. 40 ఏళ్ల క్రితం నిర్మించిన తరగతి గదులు పూర్తిగా శిథిలం కావడంతో 2021వ సంవత్సరంలో డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ.68 లక్షలు మంజూరు చేసి 8 తరగతి గదులు నిర్మించారు. కానీ నేటికీ ఆ తరగతి గదులకు రంగులు వేయలేదు. అంతే కాకుండా ఆ గదుల్లో విద్యుత్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో ఆ పాఠశాల పాతబడిన పాఠశాల వలె దర్శనమిస్తోంది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అదనపు తరగతి గదులకు రంగులు వేయడంతోపాటు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.


రంగులు వేయకుండా ఉన్న మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

ఘనంగా సంతోషిమాత జన్మదిన వేడుకలు


ప్రత్యేక అలంకరణలో సంతోషిమాత

సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషిమాత ఆలయంలో సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా శ్రీ సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోషిమాత ప్రధాన అర్చకులు శివరామకృష్ణ శర్మ అమ్మవారికి తెల్లవారుజామున 108 కలశాలతో అభిషేకం నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు బ్రాహ్మండ్లపల్లి బాలచంద్రుడు తకంగిణిలు అమ్మ వారికి సమర్పించిన పట్టు వస్త్రాలు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాఖీ ఉత్సవం నిర్వహించిన భక్తుల సహకారంతో తయారు చేయించిన బంగారు కంఠహారాన్ని అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూకా వెంకటేశంగుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కోశాధికారి పాలవరపు రాంమూర్తి, మల్లికార్జున్, ప్రభాకర్ రావు, సోమయ్య, వెంకటేశ్వర్లు, అశోక్, గోపారపు రాజు, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

నిందితులపై చర్య తీసుకోవాలని ఆందోళన


మోటకొండూరులోని అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులు

మోటకొండూర్: కోల్‌కతాలో జరిగిన అమానవీయ ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. జూనియర్ డాక్టర్‌పై జరిగిన ఘటన చాలా బాధాకరమని అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, ఆలేటి బాలరాజు, పల్లె వెంకన్న, బోళ్ల శ్రీనివాస్, బీరకాయల మల్లేష్ పాల్గొన్నారు.

గట్టుప్పల్‌లో భారీ వర్షం

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల పరిధిలో సోమవారం భారీ వర్షం కురిసింది. వాగులు, వంకలు పొంగిపొర్లాయి. పుట్టపాక, గట్టుప్పల్ మధ్యలో వాగు పొంగిపొర్లింది. సంస్థాన్ నారాయణపూర్ మండలం లచ్చమ్మగూడెం-గట్టుప్పల్ మధ్యలో, మండల కేంద్రం నుంచి ధర్మతండా మధ్యలో కల్వర్టులపై వరద ప్రవహించింది.


ధర్మతండా రోడ్డులో ప్రవహిస్తున్న వర్షపు నీరు

డిండి ఎత్తిపోతల డీపీఆర్ ఆమోదించాలి

చండూరు : మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని సీపీఎం మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్ స్పష్టం చేశారు. సోమవారం చండూరు మండల పరిధిలోని నెర్మట గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. బుర్కల శేఖర్, బుర్కల నవీన్, శంకర్, నగేష్, జంగయ్య, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

మోత్కూరు : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ షరతులు లేకుండా ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ఎన్నికల తరువాత షరతులు విధించడం సరి కాదన్నారు. అర్హులైన రైతులందరికి తక్షణమే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం మండల నాయకులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, కొంపెల్లి గంగయ్య, సైదులు ఉన్నారు.

రుణమాఫీ చేయాలి

రామన్నపేట : అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి కోరారు. సోమవారం మండలకేంద్రంలో జరిగిన రైతుసంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 44లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తుండగా కేవలం 22లక్షల మంది రైతులకు సంబంధించిన పంట రుణాలు మాత్రమే మాఫీ అయ్యాయని తెలిపారు. గ్రామాల్లో ప్రత్యేక గ్రీవెన్స్‌లు ఏర్పాటు చేసి అందరికీ రుణమాఫీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమావేశంలో జెల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, కందుల హన్మంత్, పండుగ రాజమల్లు పాల్గొన్నారు.

ఆదర్శంగా తీర్చిదిద్దుతా

నకిరేకల్ : నకిరేకల్‌ను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషిచేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని బాబన్‌సాహెబ్‌గూడెం నుంచి ఇనుపాముల జంక్షన్ వరకు రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణి, మున్సిపాలిటీ కమిషనర్ బాలయ్య, వార్డు కౌన్సిలర్లు ఉన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో సోమవారం మండల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ పితామహుడు, కెమెరా సృష్టికర్త లూయిస్ డ్యాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు, కార్యక్రమంలో అసోషియేషన్ అధ్యక్షుడు దోర్నాల గణేశ్, మాజీ అధ్యక్షుడు గుద్దేటి పాండు, ఉపాధ్యక్షుడు సీత శ్రవణ్, కేమ విష్ణుమూర్తి, సభ్యులు సిద్దేశ్వర్, స్వామి, బాల్‌లింగం, రామకృష్ణ, జంగయ్య, సంతోష్, చెక్క మల్లేశ్ పాల్గొన్నారు.

బీబీనగర్: ఫొటోగ్రాఫర్ల అసోషియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో జెండా ఎగురువేశారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు మాధవరెడ్డి, నర్సింహారెడ్డి, బాలకృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, శివరామ్‌రెడ్డి, దశరథ, శ్రీకాంత్, లింగస్వామి, రాజశేఖర్, మనోహర్ పాల్గొన్నారు.


పోచంపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

సంస్థాన్ నారాయణపురం: మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఫొటోగ్రాఫర్ పితామహుడు లూయిస్ డ్యాగురే చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఓరుగంటి లింగస్వామి, గౌరవ అధ్యక్షుడు పాలకూర్ల యాదయ్య, కొండ శ్రీకాంత్, గంగాపురం సాయి గౌడ్, మందుగుల సాయికిరణ్, బొంగు మధు, వంగరి సాయి పాల్గొన్నారు.


బీబీనగర్ : జెండా ఎగురవేస్తున్న ఫొటోగ్రాఫర్లు


సంస్థాన్ నారాయణపురం : పండ్లు పంపిణీ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు

21న భారత్ బంద్

మునుగోడు: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో ఈ నెల 21 చేపట్టే భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని మాల మహానాడు జాతీయ స్టీరింగ్ కమిటీ సభ్యుడు సైదులు కోరారు. సోమవారం ఆయన మునుగోడులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాలలకు మద్దతు ఇస్తూ ప్రతి వ్యాపారి తమ దుకాణాలను స్వచ్ఛందగా మూసివేయాలన్నారు. పార్టీలకు అతీతంగా మాలలు అంతా బంద్‌లో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో తెలగమల్ల యాదగిరి, ఎన్నమల్ల వెంకట్, గాదరి దశరథ, రెడ్డిమల్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

● అనుబంధాలకు ప్రతీక.. రక్షాబంధన్


ఆలేరు రూరల్ : ప్రభుత్వ విప్ అయిలయ్యకు రాఖీ కడుతున్న మహిళలు


చౌటుప్పల్ : మున్సిపల్ చైర్మన్ రాజుకు రాఖీ కడుతున్న పారిశుద్ధ్య కార్మికులు


రామన్నపేట : మంత్రి కోమటిరెడ్డికి రాఖీ కడుతున్న మాజీ ఎంపీటీసీ వనం హర్షిణి


వలిగొండ : ఎమ్మెల్యే అనిల్ కుమార్‌రెడ్డికి రాఖీ కడుతున్న మాజీ జెడ్పీటీసీ వాకిటి పద్మ


మోత్కూరు : మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కు రాఖీ కడుతున్న మల్లం అనిత